# బలగం TV BALAGAM


నిజమే మా బలం.. ప్రజలే మా బలగం

BALAGAM TV DIGITAL NEWS PAPER | balagamtv100@gmail.com

హైదరాబాద్ ఆదివారం 22 డిసెంబర్ 2024 | www.balagamtv.com | పేజీలు 4


## బంగాళాఖాతంలో వాయుగుండం

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**



పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండం కొనసాగుతున్నది. దీని ప్రభావంతో ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకా శం ఉన్నట్టు తెలిపింది. వాయుగుండం ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసినట్టు వాతావరణశాఖ ప్రకటించింది. శనివారం పలు జిల్లా ల్లో రాత్రి ఉష్ణోగ్రతలు స్వల్పంగా పెరిగాయి. ఆదిలాబాద్ జిల్లా మినహా అన్ని జిల్లాల్లో 15 నుంచి 20 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదైనట్టు తెలిపారు.

# అప్పులతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు



- బీఆర్ఎస్ సర్కారు వల్లే సంక్షేమ పథకాలకు ఇబ్బంది
- ఆరు గ్యారంటీలు అమలుచేయకపోవడానికి కారణం వీళ్లే..
- తెలంగాణ అప్పు రూ. 7 లక్షల 22 వేల కోట్లు
- వాళ్ళు తెచ్చిన అప్పుకు 11.5 వడ్డీ
- ఆర్థిక ఇబ్బందులలో సైతం రుణ మాఫీ చేశాం
- ఉచిత బస్సు, విద్యుత్, గ్యాస్ పథకాలు అమలు చేస్తున్నాం
- వ్యవసాయం చేసే వారికే రైతు భరోసా ఇస్తాం
- సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాలలో భరోసా నిధులు
- సీఎం రేవంత్‌రెడ్డి

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

బీఆర్ఎస్ పై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకపోవడానికి కారణం.. బీఆర్ఎస్సేనని మండిపడ్డారు. అప్పులతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. తెలంగాణ అప్పు 7 లక్షల 22 వేల కోట్లు.. వాళ్ళు తెచ్చిన అప్పుకు 11.5 వడ్డీ అని అన్నారు. వడ్డీ తగ్గించండి అని అడుక్కుంటాం.. వేరే దేశాల్లో ఐతే ఉరి తీసేవాళ్ళని ఆరోపించారు. ఢిల్లీకి నేను వెళ్తుంది.. ఆర్థిక శాఖ న్యాయ నిపుణుల కాళ్ళు పట్టుకునే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. 80వేల పుస్తకాలు చదివిన అపర మేధావి, ప్రతిపక్షనేత అసెంబ్లీకి వచ్చి, తన జ్ఞానాన్ని ఎందుకు తెలంగాణ ప్రజలకు పంచట్లేదని ప్రశ్నించారు. ఆ పుస్తకాలు చదివి, లక్షల కోట్లు ఖర్చు చేసి 'కూలేశ్వరం' కట్టారని ఎద్దేవా చేశారు. పదేండ్లలో రాష్ట్రంలోని అన్ని వనరుల్ని దోపిడీ చేశారనీ, మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని ఇష్టం వచ్చినట్టు నిర్ణయాలు తీసుకొని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. ఇలాంటి ఆర్థిక నేరగాళ్లను ఉరి తీసినా తప్పులేదనీ, దుబాయ్ వంటి దేశాల్లో వాళ్లను బహిరంగంగానే ఉరి తీస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం అసెంబ్లీలో రైతు భరోసాపై స్వల్ప వ్యవధి చర్చ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఏకబిగిన దాదాపు గంటన్నరపాటు ప్రసంగించారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనపై నిప్పులు చెరిగారు.

మరోవైపు.. హాస్టల్‌లకు మీరేం చేశారని బీఆర్ఎస్ ను సీఎం ప్రశ్నించారు. హాస్టల్ కట్టలేదు.. అమ్మాయిలకు టాయ్లెట్ కట్టలేదన్నారు. నాలు గు గంటల నుండి క్యూ కట్టాల్సిన పరిస్థితి.. పదేళ్ల బాత్ రూం కూడా కట్టనందుకు క్షమాపణ చెప్పాలని ముఖ్య మంత్రి అన్నారు. అందుకే ఆయన సభకు రావడం లేదు.. వస్తే కడిగేద్దాం అని ఏడాది నుండి చూస్తున్నానని అన్నారు.పదేండ్ల బీఆర్ఎస్ పాలనపై ఆపార్టీ నేతలు సిగ్గుపడాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి ఫైర్ అయ్యారు. తొమ్మిదిన్నరేండ్ల ఆపార్టీ పాలన దోపిడీలు, దౌర్జన్యాలు, నిర్బంధాలతోనే సాగిందని విమర్శించారు.

మీరెంత.. మీ స్థాయి ఎంత.. నా నిబద్ధతను మీరా ప్రశ్నించేదని తీవ్ర స్థాయిలో సీఎం మండిపడ్డారు. పేపర్ దిద్దలేని మీరు.. టీఎస్పీఎస్సీ పరీక్ష పెట్టలేని మీరు.. నన్నా అడిగేదని దుయ్యబట్టారు. కేసీఆర్ దొంగ లెక్కలు చూపించలేదు.. ఈటల కూడా దొంగ లెక్కలు చూపలేదు.. కానీ కేసీఆర్ తరవాత వచ్చిన హరీష్ దొంగ లెక్కలు రాశాడని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ పెద్దమనిషి పని ఎట్లా ఉందంటే.. ప్రశ్నపత్రం నువ్వే రెడీ చేసి.. నువ్వే సమాధానం చెప్పి.. నువ్వే ఎక్కువ మార్కులు వేసుకుని ఇదే నా ఘనత అంటున్నాడని విమర్శించారు. అప్పులు ఎక్కడ ఉన్నాయో.. తప్పులు ఎక్కడ ఉన్నాయో చూడనివ్వండని అన్నారు. తమ చేతులు విరగొట్టాలి అని చూస్తున్నారని బీఆర్ఎస్ పై సీఎం తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

కొడంగల్ ప్రజలకు తాను ఎంత చేసినా తక్కువేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తమ ప్రజలు ఇచ్చిన దీవనతో సీఎం అయ్యానని తెలిపారు.

మిగితా 2వ పేజీలో

## శాసనసభ నిరవధిక వాయిదా

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

అధికార, ప్రతిపక్ష పార్టీల సభ్యుల ప్రతి విమర్శలు వాదోపవాదాల తర్వాత రాష్ట్ర శాసనసభ నిరవధిక వాయిదా పడింది. 7 రోజులు శాసనసభ సమావేశాలు కొనసాగగా 37 గంటల 44 నిమిషాల పాటు సభ మొత్తం సాగినట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వెల్లడించారు. ఈ సెషన్ లోసభ మొత్తం 3 బిల్లులకు ఆమోదం తెలిపింది. చివరి రోజు రైతు భరోసాపై స్వల్ప వ్యవధి చర్చ ముగించిన తర్వాత నిరవధిక వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. బీజేపీ సభ్యులు ఏలేటి మహే శ్వర్‌రెడ్డి పాయల్ శంకర్ ఆగ్యారెంటీ ల్లోని మహాలక్ష్మి పథకం కింద మహిళల కు ఆర్థిక సహాయం అందించాలని ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను సీపీఐ సభ్యుడు కూనంనేని సాయిబశివరావు ఇచ్చిన రాష్ట్రంలోని ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనము స్పీకర్ రస్కరించారు. కాగా సమావేశాల చివరి రోజు అసెంబ్లీలో రైతు భరోసాపై జరిగిన స్వల్పకాలిక చర్చ జరిగింది.



## బెన్ఫిట్ షోలు ఇక ఉండవు

- మానవత్వం లేనివాళ్లను అరెస్టు చేస్తే తప్పేంటి?
- ఆయన రోడ్‌షో మాదిరిగా వెళ్లటం వల్లే ఘటన
- చనిపోయిందని తెలిసినా రోడ్డు షో లాగా వెళ్లారు
- శ్రీతేజ కుటుంబాన్ని ఒక్క సినీ ప్రముఖుడైనా పరామర్శించారా?

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

తాను సిఎంగా ఉన్నంతకాలం తెలంగాణాలోని థియేటర్లలో టిక్కెట్ల పెంపు, బెన్ఫిట్ షోలకు అనుమతి ఇచ్చేది లేదని తేల్చి చెప్పారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై పోలీసుల విచారణ కొనసాగుతోందని తెలిపారు. అసెంబ్లీలో ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ.. ఈనెల 4న ఆర్టీసీ క్రాస్ రోడ్లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో ఒక మహిళ మృతి చెందగా, బాలుడు తీవ్రంగా గాయపడి కోమాలో ఉన్నాడు. అసలు ఏం జరిగిందో ప్రభుత్వం ప్రకటన చేయాలని కోరారు.

ఈ అంశంపై సీఎం మాట్లాడారు. సంధ్య థియేటర్‌కు వెళ్లేందుకు ఉన్నది ఒక్కటే దారి.. రావొద్దని పోలీసులు చెప్పినా లెక్క చేయకుండా అల్లు అర్జున్ వచ్చారని అన్నారు.. . ఈ వ్యవహారం ప్రస్తుతం దర్యాప్తు దశలో ఉన్నందున పెద్దగా మాట్లాడటం సరైంది కాదన్నారు. ఇలా చేస్తే దర్యాప్తు అధికారి ఇబ్బందుల్లో పడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

ఈ నెల రెండో తేదిన

మిగితా 2వ పేజీలో



## నా క్యారెక్టర్‌ను కించపరిచారు

- నాకు మానవత్వం లేదనడం సరికాదు
- మహిళ చనిపోయిన విషయం తరువాతి రోజు తెలిసింది.
- రోడ్ షో చేయలేదు
- నటుడు అల్లు అర్జున్

మిగితా 2వ పేజీలో

## నాలుగు బిల్లులకు శాసనమండలి ఆమోదం

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

నాలుగు బిల్లులకు శాసనమండలి ఆమోదం తెలిపింది. శనివారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) సవరణ బిల్లు, తెలంగాణ మున్సిపాల్టీల సవరణ బిల్లు, తెలంగాణ పంచాయతీరాజ్ సవరణ బిల్లు, తెలంగాణ భూభారతి బిల్లులు ఆమోదం పొందినట్టు మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు. అనంతరం సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్టు చెప్పారు. జీహెచ్ఎంసీ సవరణ బిల్లు, తెలంగాణ మున్సిపాల్టీల బిల్లును ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహా రాల శాఖ మంత్రి డి శ్రీధర్‌బాబు ప్రవేశపెట్టారు. తెలంగాణ పంచాయతీరాజ్ సవరణ బిల్లును బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రతిపాదించారు. తెలంగాణ భూభారతి బిల్లును రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రవేశపెట్టారు. వాటిపై సభ్యులు మాట్లా డారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానమిచ్చారు. నిబంధనలను పాటిస్తూనే ప్రభుత్వ భూముల ఆక్రమణలను హైడ్రా తొలగిస్తుందనీ, కూల్చివేతలు కొనసాగిస్తుందని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. వ్యక్తి శాశ్వతం కాదన్నారు. ఆ వ్యక్తి సరిగ్గా పనిచేయకుంటే మరొకరిని నియమిస్తామని వివరించారు. పేదలు, మధ్యతరగతి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. తెలిసి కూడా చట్టాలను ఉల్లంఘించిన బిల్డర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, పేదల పేరుతో వాణిజ్యం, వ్యాపారం చేసే వారి పట్ల ప్రభుత్వం చూస్తూ

మిగితా 2వ పేజీలో

# ఏటీఎఫ్‌కు రాష్ట్రాలు నో..




**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

ఏవియేషన్ టర్బైన్ ఫ్యుయల్ (ఏటీఎఫ్)ను జీఎస్టీ పరిధిలోకి తెచ్చే విషయమై సమావేశంలో ఏకాభిప్రాయం కుదరలేదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. ఏటీఎఫ్‌ను జీఎస్టీ పరిధిలోకి తేవడానికి రాష్ట్రాలు అనుకూలంగా లేవన్నారు. జై సల్మేర్‌లో శనివారం 55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం ముగిసిన తర్వాత ఆమె మీడియాతో మాట్లాడారు. 'క్రూడాయిల్ బాస్కెట్‌లో ఉన్న ఏవియేషన్ టర్బైన్ ఫ్యుయల్ (ఏటీఎఫ్)ను విడిగా జీఎస్టీ పరిధిలోకి తేవడానికి వారు అనుకూలంగా లేరు. ఏటీఎఫ్ మీద జీఎస్టీ యధాతథంగా కొనసాగుతుంది' అని చెప్పారు. అలాగే బీమా పాలసీల ప్రీమియంలపై జీఎస్టీ తగ్గింపు విషయమై కూడా నిర్ణయం తీసుకోలేదని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. దీనిపై ఏర్పాటైన మంత్రుల బృందం మరింత అధ్యయనం జరుపాల్సిన అవసరం ఉందని చెప్పారు. బీమారంగ నియంత్రణ సంస్థ 'ఐఆర్డీఏఐ' అభిప్రాయం కూడా తెలుసుకోవాల్సి ఉందన్నారు. దీనిపై సమగ్ర అధ్యయనం చేయాల్సి ఉందని, అందుకు మరి కొంత సమయం పడుతుందన్నారు.


ఫోర్ట్ ఫైడ్ బియ్యం పై జీఎస్టీ ఐదు శాతానికి తగ్గించాలని జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయించినట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. జన్యుపరమైన చికిత్సలకు జీఎస్టీ నుంచి మినహాయింపు ఇచ్చారు. రుణ గ్రహీతలపై బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థల (ఎన్బీఎఫ్సీ)లు వేసే జరిమానాల మీద జీఎస్టీని తొలగించారు. అలాగే రూ.2000 లోపు పేమెంట్స్ జరిపే పేమెంట్ అగ్రిగేటర్లకు జీఎస్టీ నుంచి మినహాయింపు లభిస్తుంది. అయితే, ఇది పేమెంట్ గేట్ వేలు, ఫిన్ టెక్ సంస్థలకు వర్తించదు. ఇక ఫుడ్ డెలివరీ ప్లాట్ ఫామ్స్ స్విగ్గీ, జొమాటోలపై విధించాల్సిన పన్నురేట్లపై నిర్ణయాన్ని వాయిదా వేసినట్లు ఆమె చెప్పారు.

## పంట సాయంపై సలహాలు, సూచనలు ఇవ్వండి

- కోతలు విధిస్తామని చెప్పలేదు
- 'రైతు భరోసా' పై స్వల్పకాలిక చర్చలో మంత్రి తుమ్మల

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

పంట పెట్టుబడి సాయం అందించే విషయంలో సలహాలు, సూచనలు ఇవ్వాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శాసనసభ్యులను కోరారు. రైతు భరోసా'లో కాంగ్రెస్ ప్రభుత్వం కోతలు విధిస్తున్నట్టు ప్రతిపక్ష సభ్యులు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. అందులో ఎలాంటి వాస్తవం లేదని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాపై ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. శనివారం హైదరాబాద్ లోని శాసనసభలో రైతు భరోసాపై స్వల్పకాలిక చర్చను ఆయన ప్రారంభించారు. 'మేం ఇచ్చిన నోట్‌లో రైతు భరోసాపై ఏమీ చెప్పలేదు. గత ప్రభుత్వంలో జరిగిన విధి, విధానాలే సభ ముందు ఉంచాం. బీఆర్ఎస్ చెప్పిందే అమలు చేయాలనే ఆలోచన వారికి ఉంది. ఏ పంటకు ఎంత ఇస్తామనేది ఇంకా నిర్ణయించలేదు. అది తప్పుడు ప్రచారమే. సభలో సభ్యుల సూచనల తర్వాతే నిర్ణయిస్తాం. పత్తి, చెరుకుకు ఏం చేయాలనేది సభ్యులు చెబితే దానిపై చర్చించి నిర్ణయం తీసుకుంటాం. ప్రజలు, సభ్యుల అభిప్రాయం ప్రకారం విధి,విధానాలను



నిర్ణయిస్తాం' అని చెప్పారు. కాంగ్రెస్ సభ్యులు విజయరమాణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో క్వింటాల్‌కు 15 కేజీల తరుగు తీసి రైతులను దోపిడీ చేశారని విమర్శించారు. సన్న ధాన్యానికి బోనస్ ఇచ్చిన రైతులను ఆదుకుంటున్నదని చెప్పారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇస్తున్నామని తెలిపారు. రైతు రుణమాఫీ విషయంలో బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తున్నదని విమర్శించారు. పెద్దపల్లి నియోజకవర్గంలో 72శాతం మందికి రుణమాఫీ పూర్తి అయిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైస్‌మిల్లర్లతో కుమ్మక్కై వేలకోట్లు దోచుకుందని ఆరోపించారు. రైతు బంధు సర్వరోగ నివారిణి అన్నట్టు ప్రచారం చేశారని తెలిపారు.

## 100 శాతం రుణమాఫీ జరిగినట్టు నిరూపిస్తే రాజీనామా

- అందరికీ రైతు భరోసా ఇవ్వాలి
- రుణమాఫీ చేయకుండా తప్పించుకునే ప్రయత్నం
- 24 గంటల కరెంట్ ఇస్తున్నట్టు చూపెడితే బీఆర్ఎస్ శాసనసభాపక్షం మొత్తం రాజీనామా చేస్తాం
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

వంద శాతం రుణమాఫీ జరిగినట్టు నిరూపిస్తే స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేసి వెంటనే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని మాజీ మంత్రి కేటీఆర్ సవాల్ విసిరారు. రాష్ట్ర ప్రభుత్వ విధానం చూస్తుంటే రైతు భరోసాకు కోతలు పెట్టే సూచనలు కనిపిస్తున్నాయని మాజీ మంత్రి కేటీఆర్ అనుమానం వ్యక్తం చేశారు. సాగు విస్తీర్ణం, పంటల ఉత్పత్తిని పెంచేందుకు అందరికీ రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ సూచించారు. శనివారం హైదరాబాద్‌లోని శాసనసభలో రైతు భరోసా స్వల్పకాలిక చర్చపై ఆయన మాట్లాడారు. పాన్‌కార్డు, ఐటీ చెల్లిస్తున్న వారికి, పోడు రైతులకు, పత్తి, కంది పంటల కాల పరిమితి ఎనిమిది నెలలు కాబట్టి వారికి రైతు భరోసా ఇస్తారా? కోత పెడతారా? చెప్పాలని డిమాండ్ చేశారు. వారికి భూమితో ఉన్న అనుబంధాన్ని తుంచేస్తారా? అని ప్రశ్నించారు. రైతు భరోసా స్వల్పకాలిక చర్చలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందుకు రైతుబంధుపై కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు ప్రచారం చేసిందని విమర్శించారు. రైతు పచ్చబడితే కొందరికి కండ్లు ఎర్రబడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాత బాగుపడితే కొందరు ఓర్వలేకపోయారని చెప్పారు. వందల ఎకరా లున్న రైతులకు, పెద్ద రైతులకు పెట్టుబడి సాయం ఇచ్చామని తమపై దుష్ప్రచారం చేశార న్నారు. 'నూటికి 95శాతం మంది చిన్న సన్నకారు రైతులే ఉన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం తెలంగాణలో 91.33 శాతం మంది లబ్దిదారులు ఐదెకరాలు అంతకంటే తక్కువ ఉన్నవారే. 7.28 శాతం మంది ఐదు నుంచి 10 ఎకరాల మధ్య ఉన్నారు.



పదెకరాలపై ఉన్నవారు కేవలం 1.39 శాతమే. 25 ఎకరాలున్నవారు 0.9 శాతం' అని అన్నారు. రూ.72 వేల కోట్ల రైతుబంధులో పెద్ద రైతులకు ఇచ్చింది 1.39 శాతం మాత్రమేనని వెల్లడించారు. అందులో 80శాతం మంది లబ్దిదారులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సామాజిక వర్గాలకు చెందిన వారే ఉన్నారని తెలిపారు. అందులో బీసీలు 54 శాతం, ఎస్సీలు 13శాతం, ఎస్టీలు 13 శాతం ఉన్నారనీ, 70 శాతం రైతుబంధు పైసలు వారి ఖాతాల్లో పడ్డాయన్నారు. 4.5 లక్షల ఎకరాల ఆర్వోఎఫ్ఆర్ భూములను గిరిజనులకు ఇచ్చామన్నారు. ఆ భూముల్లో ఒక్క పంట మాత్రమే పండుతుందనీ, వారికిచ్చే పంటసాయంలో కోత పెట్టొద్దని ఆయన సూచించారు.

వంద శాతం రుణమాఫీ జరిగినట్టు నిరూపిస్తే స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేసి వెంటనే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని కేటీఆర్ ప్రభుత్వానికి కేటీఆర్ సవాల్ విసిరారు. రుణమాఫీ కోసం రూ. 49,500 కోట్లు చెప్పి చివరకు రూ. 26వేల కోట్లకు పరిమితం చేశారని ఎద్దేవా చేశారు. రుణమాఫీ చేయకుండా తప్పించుకునే ప్రయత్నం


మిగితా 2వ పేజీలో

## రేవంత్ రెడ్డి చెప్పేవన్నీ అబద్ధాలే

- రుణమాఫీ ఎప్పుడు చేస్తావు
- మాజీ మంత్రి హరీశ్‌రావు

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ఎల్పీలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ప్రసంగం తీరు.. మైకులో రంకెలు వేసి, గజ్జెల లాగేసుకుని.. పోతురాజు తీరుగా పడేల్ పడేల్‌మని ఆయనది ఆయనే కొట్టుకుని పారిపోయినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. అబద్ధాలను అడ్డుకునేటోడు లేడు.. ఆపటోడు లేడని విమర్శించారు. పదేండ్ల పాట తప్ప కొత్తగా చెప్పింది లేదు.. చేసింది అంతకన్నా లేదని అన్నారు. సబ్జెక్ట్ లేనోడికి వదురుడు ఎక్కువ.. చేతగానోడికి ఏతులెక్కువ అని సెటైర్ వేశారు. ముఖ్యమంత్రిగా నీకు మైక్ దొరకడమే రేవంత్ రెడ్డికి ఉన్న అనుకూలత అని అన్నారు. అదే మైక్ తమకు ఇవ్వద్దని ముఖ్యమంత్రే స్పీకర్‌కు చెప్పాడని ఆరోపించారు. ఇప్పటికే చాలా అబద్ధాలు చెప్పా.. బీఆర్ఎస్‌కు మైక్ ఇస్తే.. నా అబద్ధాలను బయటపెడతారంటూ.. మైక్ ఇవ్వద్దని పరోక్షంగా స్పీకర్‌కు చెప్పి బయటకు పారిపోయాడని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డికి తెలిసింది గోరంత.. ఆయన చెప్పేవన్నీ అబద్ధాలే అన్నారు. అబద్ధాల పునాదుల మీద అధికారంలోకి



వచ్చి.. ఇవాళ అసెంబ్లీలో కూడా అబద్ధాలతోనే పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. మూసీ కాలుష్యం కంటే.. ముఖ్యమంత్రి నోటి కాలుష్యం ఎక్కువైందని అన్నారు. ఇవాళ జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఒక్కటన్నా నిజం చెప్పావా అని రేవంత్ రెడ్డిని నిలదీశారు. ఏడాది పాలనలో రేవంత్ రెడ్డి గొంతు చించుకోవడం తప్ప చేసిందేమీ లేదని విమర్శించారు.



# అన్ని మతాలను సమానంగా చూసే ప్రభుత్వం మాది

**బలగం టీవి - హైదరాబాద్**

తమ ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా చూసే ప్రభుత్వమని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వంలో క్రైస్తవులకు సముచిత స్థానం కల్పించి భాగస్వాములను చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లోని ఎల్.బీ.స్టేడియంలో నిర్వహించిన అధికారిక క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని సహచర మంత్రులు, పీసీసీ అధ్యక్షులు తదితరులతో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ పీసీసీ కార్యవర్గంలోనూ సముచిత స్థానం, హెూదాను క్రైస్తవులకు కల్పించాలని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను కోరారు. క్రైస్తవులు కోరకపోయినా సరే.. వారికి స్థానం కల్పించాలని సూచించారు. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పార్టీలో క్రియాశీలకంగా ఉన్న క్రైస్తవులను గుర్తించి మహేష్ కుమార్ గౌడ్‌కు అందజేయాలని క్రైస్తవ పెద్దలకు విజ్ఞప్తి చేశారు. తాను ఎన్నికలకు ముందు కాంగ్రెస్ గెలుపు కోసం పలువురు మత బోధకులను కలిసి హామీని, వారి ఆశీర్వచనాన్ని తీసుకున్నానని గుర్తుచేశారు. హైదరాబాద్ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగను నిర్వహిస్తున్నామనీ, అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా ఈ పండుగ జరుపుతున్నామని చెప్పారు. తమ ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా చూసే ప్రభుత్వమని తెలిపారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ తదితర సంక్షేమ కార్యక్రమాల్లో క్రైస్తవులు, దళిత క్రైస్తవులు అత్యధికంగా లబ్దిదారులుగా ఉన్నారని తెలిపారు. సంక్రాంతి తర్వాత ఇవ్వబోయే ఇందిరమ్మ ఇండ్లలోనూ నిరుపేద దళితులు, దళిత క్రైస్తవులకు లబ్ది చేకూరనుందన్నారు.

యేసుప్రభువు మానవాళికి చెప్పిన ఒక్క మాటలో సంపూర్ణ సందేశముందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. నిన్ను నువ్వు ప్రేమించుకున్నట్టే .... ఇతరులను ప్రేమించు అని ప్రభువు చెప్పిన దాంట్లో అన్ని అంశాలు సంక్షిప్తమై ఉన్నాయని తెలిపారు. మానవ సేవే మాధవ సేవ, సకల జన సుఖినోభవంతు అంటే అందరూ బాగుండాలని కోరుకోవడమన్నారు. స్వాతంత్ర్యానంతరం విద్య, వైద్యం ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు క్రైస్తవులు ప్రభుత్వాలతో పోటీ పడి సేవలందించారని కొనియాడారు.

అంతకు ముందు హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 2000 ఏండ్ల నుంచి యేసుక్రీస్తు నిత్యనూతనుడిగా అందరికీ కాంతిని అనుగ్రహిస్తున్నారని తెలిపారు. ఆ ప్రభువు ఆకాంక్షల మేరకు ప్రజాపాలన ఏడాదిపాటు విజయవంతంగా పూర్తి చేశామనీ, మరో నాలుగేండ్ల పాటు సంక్షేమ కార్యక్రమాలు దిగ్విజయంగా కొనసాగేందుకు తగిన శక్తిని, బలాన్ని, మనోధైర్యాన్ని ఇచ్చేలా ప్రార్థనలు చేయాలని కోరారు.

క్రీస్తు జననంతో కాలం క్రీస్తు పూర్వం, క్రీస్తు శకంగా విభజింపబడిందని రెవరెండ్ జయపాల్ తెలిపారు. కార్యక్రమంలో క్రిస్మస్ సందేశాన్నిచ్చారు. చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా (సీఎస్ఐ) మోడరేటర్, కరీంనగర్ బిషప్ రెవరెండ్ రూబెన్ మార్క్ ప్రారంభ ప్రార్థన చేశారు.

సీఎం, మంత్రులు చిన్నారులకు క్రిస్మస్ కిట్లను అందజేశారు. అనంతరం సంతోషానికి ప్రతీకగా క్రిస్మస్ ట్రీని ముఖ్యమంత్రి ప్రారంభించారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన 15 మందికి ముఖ్యమంత్రి అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, మైనార్టీ కార్పొరేషన్ ఎండీ కాంతి వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

# బెన్ఫిట్ షోలు ఇక ఉండవు

(మొదటి పేజీ తరువాయి)

చిక్కడపల్లి పీఎస్ లో సంధ్య థియేటర్ యాజమాన్యం దరఖాస్తు చేసిందని,. ఈ నెల 4న పుష్ప 2 సినిమా విడుదలవుతుందని అందులో పేర్కొన్నారని చెప్పారు. . ఆ రోజు ఈ చిత్రంలో నటించిన హీరో, హెూరోయిన్, ప్రొడ్యూసర్ మరికొంత మంది సంధ్య థియేటర్కు వస్తున్నారని, . బందోబస్తు కావాలని దరఖాస్తు చేసుకున్నారని వివరించారు. దీనిపై . మరుసటి రోజు చిక్కడపల్లి సీఐ సంధ్య థియేటర్ యామమాన్యానికి లిఖితపూర్వక సమాధానం పంపించారని రేవంత్ తెలిపారు. సంధ్య థియేటర్ పరిసరాల్లో రెస్టారంట్లు, ఇతర థియేటర్లు ఉన్నాయని,. థియేటరు ఎంట్రీ, ఎగ్జిట్ ఒక్కటే ఉందని. సెలబ్రిటీలు వస్తే జనాన్ని అదుపు చేయడం కష్టంగా మారుతుంది ఆ పోలీసులు ఆ లేఖలో పేర్కొన్నారు.. దీంతో సెక్యూరిటీ ఇవ్వడం సాధ్యం కాదని అంటూ హీరో, హీరోయిన్, ప్రొడ్యూసర్ ఎవరైనా థియేటర్కు రావడానికి అనుమతి ఇవ్వలేమని,. మీరు పెట్టుకున్న దరఖాస్తును తిరస్కరిస్తున్నాం అని పోలీసులు లిఖితపూర్వకంగా స్పష్టం చేశారని సభలో సిఎం వెల్లడించారు.

పోలీసులు అనుమతి నిరాకరించినప్పటికీ పుష్పని చిత్రం ప్రీమియర్ షో రోజున అల్లు అర్జున్ థియేటర్ వద్దకు వచ్చారన్నారు.. తన కారు రూఫ్ టాప్ నుంచి చేతులు ఊపుతూ సంధ్య థియేటర్ వద్దకు వచ్చారని,. ఆ సమయంలో తమ అభిమాన నటుడిని చూడాలని చుట్టుపక్కల ఉన్న థియేటర్లలోని అభిమానులందరూ ఇక్కడికే వచ్చారని పేర్కొన్నారు. హీరో కారు థియేటర్ లోపలికి పంపించేందుకు గేటు తెరవడంతో ఒక్కసారి వందల సంఖ్యలో అభిమానులందరూ థియేటర్ లోపలికి వచ్చేందుకు ప్రయత్నించిన క్రమంలో జరిగిన తొక్కిసలాటలో రేవతి చనిపోయారన్నారు. . తోపులాటలో ఆమె కుమారుడికి బ్రెయిన్ డ్యామేజ్ అయిందని, . ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలిపారు.. మనిషి ప్రాణాలు పోవడం కారణమైన వారిని ఇప్పటికే అరెస్ట్ చేశామని, ఘటనపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది" అని సీఎం వివరించారు. ఈ ఘటన తర్వాత ఇకపై కొత్త సినిమాలకు టిక్కెట్ పెంపు,అదనపు షోలకు అనుమతి ఇవ్వకూడదని నిర్ణయించినట్లు చెప్పారు.. అల్లు అర్జున్ ర్యాలీగా వెళ్లడం వల్లే తొక్కిసలాట జరిగిందని రేవంత్ చెప్పారు. 20 రోజులుగా ఆసుపత్రిలో చిన్నారి కోమాలో ఉంటే ఇంత వరకు ఒక్క సినీ ప్రముఖుడు కూడా ఆసుపత్రికి వెళ్లి పరామర్శించలేదని రేవంత్ విమర్శించారు. అల్లు అర్జున్ కు కన్ను పోయిందా? కాలు పోయిందా? ఎందుకు అందరూ ఆయన దగ్గరకు వెళ్లి ఓదారుస్తున్నారని మండిపడ్డారు.

# నా క్యారెక్టర్‌ను కించపరిచారు

(మొదటి పేజీ తరువాయి)

సంధ్య థియేటర్ దగ్గర జరిగిన ఘటనపైతెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో సీఎం రేవంత్‌రెడ్డి అల్లు అర్జున్‌పై పలు వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా అల్లు అర్జున్ మాట్లాడుతూ.. సంధ్య థియేటర్‌లో జరిగిన ప్రమాదం చాలా దురదృష్టకరమన్నారు. ఇది పూర్తిగా ప్రమాదవశాత్తు జరిగిన ఘటన అన్నారు. అంతా మంచి జరగాలని అనుకున్నానని.. అనుకోని ప్రమాదం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ఎవరి తప్పు లేదని అల్లు అర్జున్ పేర్కొన్నారు. హాస్పటల్‌లో ఉన్న బాలుడు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని.. ఆ ఫ్యామిలీకి జరిగిన దానికి తాను చాలా బాధపడుతున్నానన్నారు. శ్రీతేజ్ కుటుంబానికి క్షమాపణలు చెప్తున్నానన్నారు. శ్రీ తేజ్ ఆరోగ్యం ఎలా ఉందో ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నానన్నారు. శ్రీతేజ్ ఆరోగ్యం మెరుగుపడుతోందని పేర్కొన్నారు. ఈ ఘటనలో తాను ఎవరినీ దూషించదలచుకోలేదని చెప్పారు. ఘటనపై మిస్ ఇన్‌ఫర్మేషన్, మిషన్ కమ్యూనికేషన్ జరుగుతోందన్నారు. ఈ ఘటన విషయంలో నా క్యారెక్టర్‌ను కించపరిచారని వాపోయారు. థియేటర్ తనకు దేవాలయం లాంటిదని.. అక్కడ ప్రమాదం జరగడం బాధగానే ఉందన్నారు. తన క్యారెక్టర్‌ను తక్కువ చేసే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. తనపై చేసినవన్నీ తప్పుడు ఆరోపణలేనని.. అందులో ఎలాంటి వాస్తవం లేదన్నారు. తాను ఎలాంటి రోడ్‌షో, ఎలాంటి ఊరేగింపు చేయ లేదన్నారు. తాను తెలుగు సినిమా స్థాయిని పెంచేందుకు సినిమా చేస్తే.. తన క్యారెక్టర్ గురించి తప్పుగా మాట్లాడుతున్నారని అన్నారు. సంధ్య థియేటర్ వద్ద తాను ఎలాంటి రోడ్ షో చేయలేదని.. ఊరేగింపు చేయలేదన్నారు. జనం ఎక్కువైతే నా కారు ఆగిపోయిందని.. తాను కనిపిస్తేనే జనం జరుగుతారని భావించి తాను కారు నుంచి బయటకు వచ్చానన్నారు. ఫ్యాన్స్‌కు తాను చెబితేనే వింటా రని.. అందుకే బయటకు వచ్చి అందరిని వెళ్లమని చెప్పినట్లు వివరించారు. థియేటర్‌లో తాను సినిమా చూస్తున్న సమయంలో తనను ఏ పోలీస్ కలువలేదని స్పష్టం చేశారు. తాను మేనేజర్ చెబితే మాత్రమే థియేటర్ నుంచి వెళ్లిపోయానన్నారు. కానీ, అక్కడ ఏం జరిగిందో తెలియదని.. ఆ తర్వాత రోజు మాత్రమే తనకు తెలిసిందన్నారు. తనకు పిల్లలు ఉన్నారని.. మహిళ చనిపోయిన ఘటన తెలిసి కూడా ఎలా వెళ్లిపోతాను? అని ప్రశ్నించారు. థియేటర్ వద్ద రేవతి మృతి విషయం.. బాబు ఆరోగ్య పరిస్థితి మరుసటి రోజు తెలిస్తే వెంటనే బన్నీ వాసును పంపించానన్నారు. తాను కూడా వస్తానని చెప్పానని.. కానీ అప్పటికే నా మీద అప్పటికే వాళ్లు కేసు ఫైల్ చేశారని చెప్పినట్లు తెలిపారు. అయినప్పటికీ వెళ్తామని ముందుకు వచ్చినా లీగల్ టీమ్ వద్దని చెప్పిందన్నారు. ఘటన జరిగిన విషయం తెలిసి ఇంకా షాక్‌లోనే ఉన్నానని.. అందుకే ఆలస్యంగా వీడియో పెట్టానన్నారు. డబ్బులు అనేది ఇక్కడ విషయమే కాదన్నారు. ఈ ఘటన విషయంలో బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు పెద్ద అమౌంట్ ఫిక్స్‌డ్ చేయాలని అనుకున్నామన్నారు. అవసరమైతే ఫిజియో థెరపీ చేయించాలని అనుకున్నామన్నారు.

# అప్పులతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు

(మొదటి పేజీ తరువాయి)

కోట్ల రూపాయలతో లావాదేవీ పెట్టుకుని ఫార్మా పెట్టొచ్చు.. ఏమీ లేని తన ప్రాంతానికి మెడికల్ కాలేజీ పెడితే తప్పా అని అన్నారు. కాలేజీలు తీసుకున్నా తప్పే అంటారు.. కొడంగల్ 3 లక్షల ఎకరాల్లో 1300 ఎకరాలు తీసుకుని పరిశ్రమలు పెడదాం అనుకున్నానని అన్నారు. కొడంగల్ ప్రజలకు తన చర్మం ఒలిచి చెప్పులు కుట్టించినా తక్కువేనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కానీ కోట్లు ఖర్చు చేసి అధికారుల మీద దాడి చేయించారని మండి పడ్డారు. కొడంగల్ లో పరిశ్రమలు పెట్టొద్దా.. ఉద్యోగాలు ఇవ్వొద్దా.. మా పిల్లలు డాక్టర్లు కావద్దా అని అన్నారు. అడ్డం వస్తే తొక్కుకుంటూ పోతా అని అందుకే చెప్పానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

కేటీఆర్, హరీశ్‌రావు సహా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరూ ఎదురుదాడి చేసేందుకు ప్రయత్నించగా, స్పీకర్ అనుమతించలేదు. ఓ దశలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కే తారకరామారావు 'ఈ కామెడీ షో ఏంటి అధ్యక్షా' అనడం వినిపించింది. ప్రతిపక్షనేత కేసీఆర్ అసెంబ్లీకి వస్తే, ఆయన చేసిన అరాచకాలన్నింటినీ చెప్పి, కడిగి పారేయాలని ఏడాదిగా ఎదురు చూస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. సభకు వస్తే, చేసిన తప్పులకు సమాధానాలు ఎక్కడ చెప్పాల్సి వస్తుందో అని ఆయన ముఖం చాటేస్తున్నారని విమర్శించారు.

వ్యవసాయం చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.. విధివిధానాలు ఖరారు చేసే పనిలో ఉన్నామని, సంక్రాంతి తర్వాత రైతు భరోసా సాయం రైతుల ఖాతాలలో జమ చేస్తామని వెల్లడించారు.. నేడు సభ్యుల అభిప్రాయాలతో రైతు భరోసా విధి విధానాలు ఖరారు చేయాలి అనుకున్నామని తెలిపారు. వ్యవసాయం చేసుకునే వారికి పెట్టుబడి సహాయం అని కేసీఆర్ ప్రభుత్వం జీవోలో స్పష్టం చేసిందని గుర్తుచేశారు. అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం గొప్పలకు పోవడం వల్ల అనర్హులకు ఆయాచిత లబ్ధి జరిగిందని అన్నారు. దీని కారణంగా అనర్హులైన వారికి రూ. 22,606 కోట్లు సాగు చేయని భూములకు రైతుబంధు అందిందని చెప్పారు. లే అవుట్‌లకు, రాజీవ్ రహదారి, శ్రీశైలం హైవే, క్రషర్లు, మైనింగ్ భూములకు కూడా రైతు బంధు ఇచ్చారని తెలిపారు. ఇప్పుడు కూడా అదేవిధంగా తాము చేయాల అని ప్రశ్నించారు..

కెసిఆర్ ప్రభుత్వంలో దొంగ పాస్ పుస్తకాలు తయారు చేసి రైతుబంధు తీసుకున్నారన్నారు రేవంత్ రెడ్డి. గత ప్రభుత్వ పెద్దల అనుచరులమని, , బంధువులమని వేల కోట్లు కొల్లగొట్టారన్నారు.. 80వేల పుస్తకాలు చదివినవారు వచ్చి రైతు భరోసాపై సలహా ఇస్తారు అనుకున్నామని, ఈసారి కూడా తాము నిరాశ చెందామన్నారు. కొండలు, గుట్టలు, లే అవుట్లకు కూడా రైతు భరోసా ఇవ్వాలా అని ప్రశ్నించారు. . మమ్మల్ని ఆదర్శంగా తీసుకుని రైతు భరోసా ఇవ్వాలని బిఆర్ఎస్ అంటున్నదని, అంటూ . మీరు కాదు మాకు ఆదర్శకాదని తేల్చి చెప్పారు రేవంత్ . . మిమ్మల్ని ఆదర్శంగా తీసుకుంటే తామము ఇక్కడ ఉండేవారం కాదని అన్నారు..మీరు ఇప్పటికే 2023లో ఓడిపోయారని, ఆ తర్వాత లోక్ సభ ఎన్నికలలో డిపాజిట్లు పోయాయని గుర్తు చేశారు. . ఇకముందు ఊడ్చుకుపోతారని బిఆర్ఎస్ ను ఉద్దేశించి అన్నారు.. . వ్యవసాయ దారులు మాకు ఆదర్శమన్నారు.

రైతు భరోసా ఎవరికి ఇవ్వాలో మీ సూచనలు చెప్పండని తాము కోరితే అబద్దాల సంఘం అధ్యక్షుడు అయిన కెసిఆర్ సభకు రాలేదని దెప్పిపొడిచారు రేవంత్ .ఇక ఉపాధ్యక్షుడు సభకు వచ్చి రైతు ఆత్మహత్యల పై అబద్ధాలు చెబుతున్నారు" అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014లో 898 మంది, 2015లో 1358, 2016లో 632 మంది మొత్తంగా తెలంగాణలో 3వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. . 2014 నుంచి16 మధ్య కేంద్ర లెక్కల ప్రకారం రైతు ఆత్మహత్యల్లో తెలంగాణ దేశంలోనే రెండో స్థానంలో ఉందన్నారు%‌ౌ% ఇది అందరం తలదించుకునే విషయమన్నారు . దీన్ని కూడా గొప్పగా చెప్పుకుంటున్నారని మండిపడ్డారు రేవంత్. . ఓడినా మనుషులు , మాటలు మారడం లేదని బిఆర్ఎస్ నేతలకు చురకలంటించారు.

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేసిన రుణమాఫీ రూ.16, 909 వేల కోట్లు అని వివరించారు రేవంత్ .. ఆ మొత్తం రైతుల తెచ్చిన రుణంపై వడ్డీకే సరిపోయిందన్నారు.. . అసలు అలాగే ఉండిపోయిందన్నారు.. మీరు నాలుగేళ్లలో కేవలం 21 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ జరిగింది." అని గుర్తుచేశారు.

## నాలుగు బిల్లులకు శాసనమండలి ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

ఊరుకోబోదని హెచ్చరించారు. పేదలకు సంబంధించి ఏమైనా లోటుపాట్లు జరిగితే ప్రభుత్వం దృష్టికి తేవాలని సభ్యులను కోరారు. ప్రజల్లో భయాందోళన సృష్టించొద్దని కోరారు. టౌనిప్లానింగ్ అనుమతి తీసుకుంటే వాటి జోలికి వెళ్లడం లేదన్నారు. మూసీ ప్రక్షాళన కోసం శ్రద్ధ చూపేందుకే హైడ్రాను ఏర్పాటు చేశామనీ, అందుకోసం ప్రత్యేకంగా ఏజెన్సీని నియమించామని అన్నారు. హైడ్రా నిబంధనలను రూపొందించి త్వరలోనే ప్రకటిస్తామన్నారు. రాజకీయ కోణం నుంచి ఆలోచన చేయబోమనీ, భావితరాలకు మంచి భవిష్యత్ ఇవ్వడం కోసమే చర్యలు చేపడతామని వివరించారు. రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న చెరువుల పునరుద్ధరణ కార్యక్రమం చేపడతామని చెప్పారు. పట్టణాల్లో ఉపాధి హామీని విస్తరించే ఆలోచన చేస్తున్నామని అన్నారు. మున్సిపాల్టీల్లో విలీన గ్రామాల అభివృద్ధికి సమగ్ర విధానాన్ని రూపొందిస్తామన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉందని అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం రిజర్వేషన్ 50 శాతం సీలింగ్ మించకుండా ఏం చేయాలనే దానిపై ఆలోచన చేస్తున్నామని చెప్పారు.

## రుణమాఫీ జరిగినట్టు నిరూపిస్తే రాజీనామా

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌలు రైతుకు, భూయజమానికి రైతుబంధు ఇస్తామన్నారు. తప్పకుండా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. రైతుభరోసాకు బడ్జెట్‌లో రూ.15 వేల కోట్లు కేటాయించారనీ, 70 లక్షల మంది రైతన్నలకు రూ. 23 వేల కోట్లు కావాలని గుర్తు చేశారు. రైతుబంధు కోతలకు సిద్ధపడ్డ తర్వాతనే కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేశారని ఆరోపించారు. మంత్రివర్గ ఉపసంఘం వేసి టైంపాస్ చేస్తున్నారని విమర్శించారు. వానకాలం రైతుబంధు ఎగ్గొట్టినట్టే...యాసంగికి కూడా ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ఒక్క ఊర్లో అయినా 100 శాతం రుణమాఫీ జరిగినట్టు నిరూపించాలని సవాల్ విసిరారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే..



- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

బలగం టీవీ , సిరిసిల్ల

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా కొనసాగుతున్నదని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. శనివారం ముస్తాబాద్ మండల కేంద్రంతోపాటు పోతుగల్ లో అధికారులు సర్వే చేస్తుండగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా పరిశీలించారు. ఆయా గ్రామాల్లో దరఖాస్తుదారుల పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ప్రజా పాలన కింద జిల్లాలోని ఆయా గ్రామాలు, మున్సిపల్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు వచ్చాయని, అర్జీదారుల పూర్తి వివరాలు తెలుసుకునేందుకు అధికారులు సంబంధిత గ్రామాలు, మున్సిపాలిటీలోని వార్డుల్లో మొబైల్ అప్లికేషన్ ద్వారా సర్వే చేస్తున్నారని,క్షేత్ర స్థాయిలో అన్ని వివరాలు సేకరిస్తున్నారని,సర్వేకు వచ్చే అధికారులకు దరఖాస్తుదారులు సహకరించాలని అన్నారు.

### పాఠశాల తనిఖీ..

తంగళ్లపల్లి మండలం గండిలచ్చపేటలోని ఎంపీపీఎస్, అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, పాఠాలు బోధిస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఎంత విద్యార్థులు వస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.

### సిరిసిల్ల బల్దియా లో పరిశీలన..

సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆయా విభాగాల్లో పరిశీలించి, మున్సిపల్ మేనేజర్ మీర్జా ఫసహత్ అలీ బేగ్ ను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ హౌసింగ్ డీఈ భాస్కర్, డీఎల్ పీఓ నరేష్, ఎంపీఓ బీరయ్య ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు పథకం రానివారు దరఖాస్తు చేసుకోవాలి

బలగం టీవీ , బోయినిపల్లి

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో ఖాళీ స్థలం ఉండి, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఎవరైన పేర్లు రానిచో, ఇంటి పట్టా, ఆధార్ కార్డు జిరాక్స్ జతచేసి సోమవారం రోజున గ్రామ పంచాయతీ కార్యదర్శికి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్ అన్నారు.

## కొండకల్, వెలిమల తండాల గిరిజన భూములను గిరిజనులకు అప్పగించాలి

- ఆక్రమించిన స్థానిక భూస్వామి విక్రమ్ రెడ్డి దొర, అపర్ణా,గ్రీన్ మార్క్ కంపెనీలపై చర్యలు తీసుకోవాలి.
- త్వరలోనే ఇందిరా పార్కు వద్ద వేలాది మందితో మహాధర్నా
- గిరిజన రైతులతో కలిసి గిరిజన సంఘాలు డిమాండ్

బలగం టీవీ , హైదరాబాద్

తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరాం నాయక్, తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్, లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎం రాంబాల్ నాయక్ లు మాట్లాడుతూ "సంగారెడ్డి జిల్లా ఆర్ సి పురం మండలం, వెలిమల తండా,రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం, కొండకల్ తండాల పరిధిలో 1973లో ఆనాటి ప్రభుత్వం గిరిజనులకు అసైన్డ్ చేసింది. సీలింగ్ చట్టం వచ్చిన తర్వాత కొండకల్ గ్రామంలో ఉన్న జమీందారు విక్రమ్ రెడ్డి దొర నాయనమ్మ సుభద్ర బాయి పేరు మీద ఉన్న వందలాది ఎకరాలు ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. సీలింగ్ చట్టం కింద సేకరించిన 600 ఎకరాల భూములను కొండకల్ తండా, వెలిమలతండా గిరిజనులకు ఆనాటి ప్రభుత్వం అసైన్డ్ , రక్షిత కౌవులు రైతుల కింద పట్టా హక్కులు దక్కులుపరిచింది. నాటినుండి నేటి వరకు గత70 సంవత్సరాలుగా గిరిజనులు, దళితులు సాగు చేసుకుని జీవిస్తున్నారు. అమాయక గిరిజనులకు తెలియకుండా కొంతమందిని మభ్యపెట్టి విక్రమ్ రెడ్డి అనే భూస్వామి గిరిజనుల భూములను తన భూములుగా దొంగ రికార్డులు సృష్టించి,సర్వే నంబర్లను మార్చి అపర్ణ కన్ స్ట్రక్షన్, గ్రీన్ మార్క్ కంపెనీలకు అమ్మివేశారు. స్థానిక భూస్వామి విక్రమ్ రెడ్డి తో కలిసి ప్రభుత్వ అధికారుల అండతో అమాయక గిరిజన రైతులను మభ్యపెట్టి ఆక్రమించాయి" అని ఆరోపించారు. ప్రైవేటు గూండాలు, బౌన్సర్లతో గిరిజన రైతులను బెదిరించి, దాడులు చేయడమే కాకుండా గిరిజనుల పైనే రౌడీషీటర్లు,అక్రమ కేసులు పెట్టి హింసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తరతరాలుగా గిరిజనులు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. సీలింగ్ చట్టం కింద గ్రామ భూస్వాముల నుండి ప్రభుత్వం స్వాధీనం చేసుకొని 1973లో గిరిజనులకు ఇచ్చిన భూములు, రక్షిత కౌదారుల చట్టం కింద ఇచ్చిన పట్టా భూములు, గిరిజనుల సాగులో ఉన్న బిలాదాఖల భూములు, అసైండ్ భూములతో పాటు తండాలకు చెందిన దేవాదాయ భూములు, చెరువులను సైతం అక్రమించారని ఆరోపించారు. చదువురాని అమాయక గిరిజనులను మభ్యపెట్టి బెదిరించి తెల్ల కాగితాల పై సంతకాలు చేయించుకుని వందలాది ఎకరాలు ఆక్రమించాయని ఆరోపించారు. వీరికి రెవిన్యూ అధికారులు, పోలీసులు కంపెనీ యాజమాన్యాలకు వంత పాడుతూ గిరిజనులపై అక్రమ కేసులు, రౌడీషీటర్లు ఓపెన్ చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. గిరిజనుల భూముల ఆక్రమించి,దాడి చేసిన అపర్ణా కంపెనీ యజమానులు, గుండాలు, బౌన్సర్లపై ఒక్క కేసు కూడా నమోదు చేయకుండా అధికారులు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ఆక్రమణకు గురైన భూములను తిరిగి గిరిజనులకు అప్పగించేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేకపోతే త్వరలోనే ఇందిరా పార్కు వద్ద వేలాదిమంది గిరిజనులతో మహాధర్నా నిర్వహించి రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా మారుస్తామని హెచ్చరించారు. గిరిజనులపై మరోసారి దాడులు చేస్తే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి తక్షణం అరెస్టు చేయాలని, గిరిజనుల పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొండకల్ వెల్లి మల్ల తండా బాధిత గిరిజన రైతులు రాథోడ్ శంకర్ నాయక్, రాథోడ్ రవి, శీను, లక్ష్మణ్ నాయక్ జుంకీ, నాగమణి, టోప్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జస్టిస్ ఘోష్ కమిషన్ గడువు పెంపు

బలగం టీవీ , హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరుపుతున్న జస్టిస్ పినాకి చంద్రఘోస్ కమిషన్ గడువును రాష్ట్ర ప్రభుత్వం మరోసారి పొడిగించింది. డిసెంబర్ 31 తో గడువు పూర్తి కానుండగా మరికొంత మంది కీలక అధికారులను, ప్రజా ప్రతినిధులను విచారణకు పిలవనున్న నేపథ్యంలో కమిషన్ గడువు ఫిబ్రవరి 28కి ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు ఇరిగేషన్‌శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా ఉత్తర్వులు జారీ చేశారు.

## శ్రీతేజ్ ను పరామర్శించిన మంత్రి కోమటిరెడ్డి

- ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా రూ.25 లక్షల ఇస్తానని ప్రకటన

బలగం టీవీ , హైదరాబాద్

సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాటలో గాయపడి కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్ ను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పరామర్శించారు. శ్రీతేజ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు ఆరా తీశారు. శ్రీతేజ్ చికిత్సకు ఎంత ఖర్చయినా ప్రభుత్వమే భరిస్తుందని అవసరమైతే అమెరికా నుంచి అత్యాధునిక మందులను తెప్పించి బాలుడిని బతికించాలని వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా శ్రీతేజ్ తండ్రి భాస్కర్‌ను కలిసి రూ.25 లక్షల చెక్కును ప్రతీక్ ఫౌండేషన్ తరుపున అందజేశారు. మంత్రి మాట్లాడుతూ శ్రీతేజకు గొంతులో పైపులు వేసి ఆహారం అందిస్తున్నారని ప్రస్తుతం చాలా బలహీనంగా ఉండటంతో పాటు ఎలాంటి చలనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆరోగ్యంపై ఇంకా వైద్యులు ఏమి చెప్పలేకపోతున్నారని కోలుకోవచ్చు లేకపోవచ్చని, మాటలు కూడా రావచ్చు రాకపోవచ్చని, కోలుకుంటే ఏడాదికి పైగా పట్టవచ్చని వైద్యులు అంటున్నారని చెప్పారు. తన కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా మరో రూ.25 లక్షలు ఇస్తానని హామీ ఇచ్చారు. భాస్కర్‌కు ధైర్యం ఇవ్వడంతో పాటు కుటుంబానికి అండగా ఉంటామని చెప్పేందుకు సీఎం ఆదేశాలతో వచ్చినట్లు చెప్పారు. బాబు పూర్తిగా కోలుకోవాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా డీఎంహెచ్ఓగా రజిత..

బలగం టీవీ , సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గా డాక్టర్ రజితను నియమించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (ఎఫ్ఏసీ )గా ఉన్న డాక్టర్ వసంత రావు స్థానంలో డాక్టర్ రజిత శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝాను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.



## పారదర్శకంగా కేసులను ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి

- నేరాల నియంత్రణకు ముమ్మరంగా పెట్రోలింగ్, బిట్స్ నిర్వహించాలి.
- ఎస్పీ అఖిల్ మహాజన్

బలగం టీవీ , రాజన్న సిరిసిల్ల

పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని, ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతో పాటు పూర్తి పారదర్శకంగా కేసును ఇన్వెస్టిగేషన్ చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్ అన్నారు.శనివారం జిల్లాలోని పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ నేరాల నియంత్రణకు గ్రామాల్లో,పట్టణాల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించాలని, జిల్లాలో నేరాలు జరుగుతున్న తీరు,ఎక్కువగా నేరాలు జరుగుతున్న ప్రాంతాలు గుర్తించి ఆయా ప్రాంతాల్లో ప్రతి రోజు సాయంత్రం సమయంలో బీట్స్ (గస్తీ) ఏర్పాటు చేసి ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండి,ముందస్తు నేరా నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలనీ అన్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు.

దొంగతనాలపై అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించి నిఘాను పటిష్టం చేయాలని,దొంగతనం కేసులల్లో ప్రతి రోజు కేసుల చెదనలో భాగంగా అన్ని కోణాల్లో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ,ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి కేసులు చేధించాలని, ప్రజలతో సత్సంబంధాలు ఏర్పరుచుకోని ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలని, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల్ని భాగస్వామ్యం చేయాలని అధికారులకు సూచించారు.

జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి, పేకాట, పిడిఎస్ రైస్, గుడుంబా,ఇతర చట్ట వ్యతిరేకమైన నేరాలు, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కేసులు నమోదు చేయాలని, ఇతర చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశించారు.



## రేవంత్‌రెడ్డిది కమీషన్‌ల ప్రభుత్వం

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

బలగం టీవీ , హైదరాబాద్

సీఎం రేవంత్‌రెడ్డిది ప్రజా ప్రభుత్వం కాదని, కమీషన్‌ల ప్రభుత్వమని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఆరోపించారు. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్లుట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాచిగూడలోని అభినందన్ హొటల్‌లో బీసీ సంఘాల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు అన్యాయం చేస్తే రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని తరిమికొడతామని హెచ్చరించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు బీసీ కార్పొరేషన్‌ద్వారా ప్రతి బీసీ కుటుంబానికి రూ.10 లక్షలు 90 శాతంతో సబ్సిడీ రుణాలను ఇచ్చి, మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 12 కుల ఫెడరేషన్లను కార్పొరేషన్లుగా మార్చాలని, ప్రతి కార్పొరేషన్‌కు చైర్మన్, పాలకమండళ్ల సభ్యులను ఏర్పాటు చేయాలని సూచించారు. మారుతున్న సమాజంలో బీసీలు ఆర్థికంగా ఎదగడానికి బీసీ కార్పొరేషన్ ద్వారా నిరంతరం రుణాలు అందజేయాలని కోరారు. రాష్ట్రంలోని గురుకుల పాఠశాలలకు సొంత భవనాలకు నిర్మించాలని డిమాండ్ చేశారు.

## త్వరలోనే బీసీసీఐకి కొత్త కార్యదర్శి, కోశాధికారి..!




**బలగం టీవి, హైదరాబాద్**

బీసీసీఐ కార్యదర్శిగా ఉన్న జై షా ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ఛైర్మన్‌గా ఇటీవలే బాధ్యతలు స్వీకరించారు. దీంతో బీసీసీఐ కార్యదర్శి పదవి ఖాళీ అయింది. అలానే ఆశిష్ షెలార్ కూడా వెళ్లిపోవడంతో బీసీసీఐ కోశాధికారి పోస్టును కూడా భర్తీ చేయాల్సి ఉంది. అయితే గత కొద్ది రోజులుగా బీసీసీఐ కార్యదర్శి పదవికి ఎవరు ఎంపిక అవుతారనేది ఆసక్తికరంగా మారింది. ఈ క్రమంలోనే ఇప్పుడు బీసీసీఐకి కొత్త కార్యదర్శి, కోశాధికారిని ఎన్నుకునేందుకు జనవరి 12న ముంబయిలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో స్పెషల్ జనరల్ మీటింగ్ నిర్వహించనున్నారు.

బీసీసీఐ నియమ, నిబంధనల మేరకు, ఏదైనా ఖాళీగా ఉన్న పోస్ట్‌ను 45 రోజుల్లోపు స్పెషల్ జనరల్ మీటింగ్ నిర్వహించి భర్తీ చేయాలి. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు జనవరి 12న సమావేశం జరగనుంది. ఇప్పటికే రాష్ట్ర యూనిట్లకు నోటిఫికేషన్‌లు పంపినట్లు స్టేట్ అసోసియేషన్ అధ్యక్షుడు స్పష్టం చేశారు. బీజేపీ సీనియర్ రాజకీయ నాయకుడు ఆశిష్ షెలార్ ఇటీవల ఏర్పడిన మహారాష్ట్ర ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో అతడు కూడా బీసీసీఐ కోశాధికారి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఇక ప్రస్తుతం అసోంకి చెందిన దేవజిత్ సైకియా తాత్కాలిక కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తుండగా, కోశాధికారి స్థానం ఖాళీగా ఉంది. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు, భారత మాజీ ప్రధాన ఎన్నికల కమిషనర్ అచల్ కుమార్ జ్యోతిని బీసీసీఐ ఎలక్టోరల్ ఆఫీసర్‌గా నియమించింది. 1975 గుజరాత్ కేడర్‌కు చెందిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జ్యోతి, భారత ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా 2017 జులై నుంచి 2018 జనవరి వరకు పనిచేశారు. అయితే ఈ పదవులకు అభ్యర్థుల ఎంపిక ఏకగ్రీవంగా జరుగుతుందని అంతా భావిస్తున్నారు.


## ఇకపై టికెట్ల పెంపు.. బెనిఫిట్ షోలు ఉండవు



**బలగం టీవి, హైదరాబాద్**

ఇకపై సినిమా విడుదలకు ముందు ఎలాంటి బెనిఫిట్ షోలు ఉండవని, టికెట్ల రేటు పెంపునకు కూడా అనుమతి ఇచ్చేది లేదని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రకటించారు. శనివారం మంత్రి శాసన సభలో మాట్లాడుతూ.. ఇక మీదట హీరోలు కూడా థియేటర్లకు వెళ్లవద్దని సూచించారు. పుష్ప 2 సినిమా విడుదల సందర్భంగా హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాటలో మరణించిన రేవతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆర్థిక సాయం ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.25 లక్షలు అందించనున్నట్లు తెలిపారు. ప్రతీక్ ఫౌండేషన్ నుంచి ఈ డబ్బులు అందజేస్తామని పేర్కొన్నారు. తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రేవతి కుమారుడు శ్రీతేజ్ వైద్య ఖర్చులను మొత్తం ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. రేవతి కుటుంబానికి పరిహారం ఇస్తానని చెప్పి అల్లు అర్జున్ హామీ నిలబెట్టుకోలేదని విమర్శించారు.

## గేమ్ ఛేంజర్‌తో అస్సలు నిరాశపరచము : రామ్ చరణ్



**బలగం టీవి, హైదరాబాద్**

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను అమెరికాలోని టెక్సాస్‌లో నిర్వహిస్తున్నారు. అయితే ప్రీ రిలీజ్ వేడుకకు ముందు ప్రెస్ మీట్ నిర్వహించగా.. ఇందులో రామ్ చరణ్ మాట్లాడుతూ.. "నేను సోలోగా వచ్చి నాలుగు ఏండ్లు అవుతుంది. చివరిగా నా బ్రదర్ తారక్‌తో కలిసి ఆర్‌ఆర్‌ఆర్ సినిమా చేశాను. ఇప్పుడు వస్తున్న గేమ్ ఛేంజర్ సినిమా కోసం చాలా కష్టపడ్డాం. ఈ సినిమాతో మిమ్మల్ని అస్స లు నిరాశపరచము. అది మనందరికీ అద్భు తమైన సంక్రాంతి అవుతుందంటూ" అని తెలిపాడు

**దేశంలోనే అతి పెద్దదైన రామ్ చరణ్ కటౌట్...**

విజయవాడ బృందావన్ కాలనీలో డిసెంబరు 29న భారతదేశంలోనే అతి పెద్దదైన రామ్ చరణ్ కటౌట్ ను ఆవిష్కరించనున్నారు. బృందావన్ కాలనీలో వజ్రా గ్రౌండ్స్‌లో సాయంత్రం 4 గంటల నుంచి ఈ కార్యక్రమం జరగనుంది. ఈ మేరకు గేమ్ చేంజర్ మేకర్స్ అనౌన్స్ చేశారు.




## మోస్ట్ పాపులర్ ఇండియన్ సెలబ్రిటీలుగా ప్రభాస్, సమంత

**బలగం టీవి, హైదరాబాద్**

ప్రముఖ మీడియా సంస్థ ఆర్మాక్స్ ప్రతినెల దేశంలోని సెలబ్రిటీల గురించి సర్వే నిర్వహించి.. టాప్ పొజిషన్‌లో ఉన్న సెలబ్రెటీల జాబితాలను విడుదల చేస్తుందన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే నవంబర్ నెలకు సంబంధించిన మోస్ట్ పాపులర్ మేల్, ఫిమేల్ స్టార్స్ సర్వే జాబితాను ఆర్మాక్స్ వెల్లడించింది. ఈ లిస్ట్‌లో ప్రభాస్ టాప్ ప్లేస్‌లో నిలిచాడు. ప్రభాస్ తర్వాత మోస్ట్ పాపులర్ నటులలో తమిళ నటుడు దళపతి విజయ్, అల్లు అర్జున్, షారుక్ ఖాన్, ఎన్టీఆర్, అజిత్ కుమార్, మహేశ్ బాబు, సూర్య, రామ్ చరణ్, అక్షయ్ కుమార్‌లు ఉన్నారు.

ఇక హీరోయిన్‌లలో సమంత మొదటి స్థానంలో ఉండగా అలియా భట్ రెండో స్థానంలో ఉంది. వీరి తర్వాత నయనతార, సాయి పల్లవి, దీపికా పదుకొనే, త్రిష, కాజల్ ఆగర్వాల్, రష్మిక మందన్నా, శ్రద్ధా కపూర్, కత్రినా ఖైఫ్ ఉన్నారు.





## సోహైల్‌ఖాన్ ఫస్ట్‌లుక్ విడుదల

**బలగం టీవి, హైదరాబాద్**

నందమూరి కళ్యాణ్‌రామ్ నటుడిగా తెరకెక్కుతున్న చిత్రం 'ఎన్‌కెఆర్ 21' (వర్కింగ్ టైటిల్). ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో సయీ మంజ్రేకర్ నటిస్తున్నారు. విజయశాంతి, శ్రీకాంత్, పృథ్వీరాజ్ కీలక పాత్రలు చేస్తున్నారు. అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మాతలు. ఈ సినిమా ద్వారా బాలీవుడ్ నటుడు సోహైల్‌ఖాన్ తెలుగు తెరకు పరిచయమవుతున్నారు. సోహైల్ పుట్టినరోజు సందర్భంగా ఎన్‌కెఆర్ చిత్ర యూనిట్ ఆయన చేస్తున్న పాత్ర ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది. సమర్పణ ముప్పా వెంకయ్య చౌదరి, సంగీతం అజనీష్ లోక్‌నాథ్, కెమెరా రామ్‌ప్రసాద్.

## కోహ్లీ వన్ 8 కమ్యూన్ పబ్‌కు నోటీసులు..




**బలగం టీవి, హైదరాబాద్**

బెంగళూరు లోని ఎమ్‌జీ రోడ్డులో ఉన్న టీమ్ ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీకి చెందిన ఓ పబ్‌కు అధికారులు నోటీసులు జారీ చేశారు. కోహ్లీకి చెందిన వన్ 8 కమ్యూన్ పబ్ నిర్వాహకులు ఫైర్ సేఫ్టీ ఉల్లంఘనకు పాల్పడినట్లు బెంగళూరు బృహత్ మహానగర పాలిక అధికారులు గుర్తించారు. ఈ మేరకు నోటీసులు జారీ చేశారు.

ఎమ్‌జీ రోడ్డులో గల రత్నం కాంప్లెక్స్‌లో ఆరవ అంతస్తులో ఉన్న ఈ రెస్టారెంట్ అగ్నిమాపక శాఖ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ సహా ఎలాంటి అనుమతులూ లేకుండానే నిర్వహిస్తున్నారని సామాజిక కార్యకర్త వెంటకేష్ బెంగళూరు సివిల్ బాడీకి ఫిర్యాదు చేశారు. ఫైర్ సేఫ్టీ చర్యలు లేకపోవడం వల్ల ప్రమాదం పొంచి ఉందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై విచారణ జరిపిన బీబీఎంసీ అధికారులు..నవంబర్ 29న పబ్‌కు నోటీసులు జారీ చేశారు. అయితే, పబ్ యాజమాన్యం నోటీసులకు స్పందించకపోగా దిద్దుబాటు చర్యలు చేపట్టడంలో విఫలమైంది. దీంతో అధికారులు కోహ్లీ పబ్‌పై మరోసారి చర్యలకు పూనుకున్నారు. ఈ మేరకు తాజాగా నోటీసులు జారీ చేశారు. వారం రోజుల్లోగా ఫైర్ సేఫ్టీకి సంబంధించిన ఎన్‌వోసీని సమర్పించాలని ఆదేశించారు. లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా, ఈ ఏడాది జులైలో కోహ్లీ వన్ 8 కమ్యూన్ పబ్‌పై ఎఫ్ఐఆర్ నమోదైన విషయం తెలిసిందే. పబ్ నిర్ణీత సమయానికి మించి తెరిచి అర్ధరాత్రి 1:30 గంటల వరకూ తెరిచి ఉంచడాన్ని గుర్తించిన పోలీసులు కేసు నమోదు చేశారు

## ఊతప్పకు అరెస్టు వారెంట్ జారీ



**బలగం టీవి, హైదరాబాద్**

భారత మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప కు అరెస్టు వారెంట్ జారీ చేశారు. ఊతప్ప బెంగుళూరుకు చెందిన సెంటౌరస్ లైఫ్ స్టయిల్ బ్రాండ్స్ కంపెనీలో డైరెక్టర్‌గా ఉన్నాడు. అయితే ఉద్యోగులకు పీఎఫ్ ఇచ్చే అంశంలో అతను మోసానికి పాల్పడినట్లు తేలింది. అతనికి చెందిన బట్టల కంపెనీలో పనిచేస్తున్న ఉద్యోగుల ఖాతాల్లోకి పీఎఫ్ జమ చేయలేదు. అయితే 27వ తేదీ వరకు అతని టైం కల్పించారు. ఒకవేళ రూ. 24 లక్షల బకాయి చెల్లించకుంటే అతన్ని అరెస్టు చేసే అవకాశాలు ఉన్నాయి.

పీఎఫ్ డబ్బులు అతను చెల్లించలేదని ప్రాంతీయ పీఎఫ్ కమీషనర్ సదాక్షరి గోపాల్ రెడ్డి తన అరెస్టు వారెంట్‌లో పేర్కొన్నారు. డిసెంబర్ నాలుగవ తేదీన ఆ వారెంట్ జారీ చేశారు. ఉద్యోగులకు చెందిన పీఎఫ్ అమౌంట్‌ను విత్‌డ్రా చేసినట్లు ఊతప్పపై ఆరోపణలు ఉన్నాయి. అయితే అతను ఉద్యోగుల అకౌంట్లలోకి నిధులను డిపాజిట్ చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. పేద కార్మికుల పీఎఫ్ అకౌంట్లను సెటిల్ చేయని ఊతప్పను అరెస్టు చేయాలని లేఖలో కోరారు. భారత జట్టు తరపున 59 అంతర్జాతీయ మ్యాచ్‌లను ఆడా డు.




## ఆమె బౌలింగ్‌ను చూస్తే జహీర్‌ఖాన్ గుర్తొస్తున్నాడు

- **జహీర్..ఈ బాలిక బౌలింగ్ చూశావా?**
- **ఎక్స్‌లో పోస్ట్ చేసిన సచిన్**

**బలగం టీవి, హైదరాబాద్**

రాజస్థాన్‌కు చెందిన సుశీల మీనా బౌలింగ్‌కు దిగ్గజ బ్యాటర్ సచిన్ ఫిదా అయ్యాడు. 12 ఏళ్ల ఈ ఏడమ చేతి బౌలర్..అచ్చు భారత జట్టు మాజీ పేసర్ జహీర్‌ఖాన్‌లా బౌలింగ్ చేస్తోందంటూ ఆ బాలిక బౌలింగ్ వీడియోను ఎక్స్‌లో పోస్ట్ చేసిన టెండూల్కర్ 'చూసేందుకు ఎంతో మనోహరంగా ఉంది ఆమె బౌలింగ్. సుశీల మీనా బౌలింగ్‌ను చూస్తే జహీర్‌ఖాన్ గుర్తొస్తున్నాడు. జహీర్..ఈ వీడియో నువ్వు కూడా తిలకించావా?' అని రాశాడు.